RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com    అక్షరనిజం నగరనిజం    తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 70 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 2 సోమవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

శ్రీ ఏలే పురుషోత్తం ఎడిటర్, నగరనిజం గారికి, మీ జన్మదిన సందర్భంగా మీ విలేకరులమైన మేము హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. మీ మార్గదర్శనంలో అప్రతిహతికంగా వెలువడుతున్న మన పత్రిక నిలువెత్తు జర్నలిజానికి నిదర్శనం. మీ ఆలోచన, మీ విజన్, విలక్షణ దృష్టికోణం, మీ నిర్భయత్వం, ధృడ సంకల్పం, తెగువ, పట్టుదల నిజమైన జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం. మీ అడుగుజాడలే మాకు సోపానాలు మార్గదర్శనం... మీ మాటలు, ప్రవర్తన మాకు నిత్యం స్ఫూర్తి, భవిష్యత్తులో మీరు మరిన్ని విజయాలు అందుకొని సమాజ శ్రేయస్సే మీ దృష్టి కోణంగా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సమాజంలో మన నగరనిజం పత్రికా మరింత ముందుకు తీసుకెళ్తారని భావిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మన పత్రిక కొనసాగించాలని అన్ని రంగాల్లో మన పత్రికా ముందుకు తీసుకెళ్లాలని అందుకు ఆ భగవంతుడు మీకు నిండు,నూరేళ్ళు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీ అనుచర విలేకరుల బృందం.



నగరనిజం పత్రిక ఎడిటర్ "శ్రీ ఏలే పురుషోత్తం గారికి జన్మదిన శుభాకాంక్షలు.... అక్షరంపై ఉన్న మమకారంతో పత్రికా రంగంలో అడుగిడిన మీరు ....అక్షరాలకే ఆజ్ఞ ఇచ్చి, ఆశయ కర్తగా మారిన మీకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము....విశేషమైన ఈ రోజు మీ పుట్టిన రోజు మరింత విశేషంగా మారింది మాకు....మార్పు సహజం సమాజంలో ...సహజత్వానికి సాక్షిగా మీ పత్రికా సత్యపథ మార్గదర్శి.అక్షరమే ఆయుధంగా సాగే మీ పత్రికా ప్రయాణం నిజాన్ని నిగ్గుతేల్చే స్వభావం కావాలి..మీ కలం ఎన్నాళ్ళైనా ఇలా సాగిపోవాలి ..ప్రతి పదంలో పరమార్థం దొరకాలి. ఈ రోజు మీ స్మృతుల పండుగ రోజు ఈ సందర్భంగా మీకు మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు....మీ సంజీవ్ కర్నాటి.



## థాయ్‌లాండ్‌కు దేశానికి చెందిన "ఓపల్ సుచాట చుంగ్‌సీ" 72 వ ప్రపంచ సుందరి ( 2025)



హైదరాబాద్ /నగరనిజం: హైదరాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా సాగిన ప్రపంచ సుందరి 2025 పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉత్కంఠభరితంగా సాగిన గ్రాండ్ ఫినాలెలో థాయ్‌లాండ్‌కు దేశానికి చెందిన "ఓపల్ సుచాట చుంగ్‌సీ" 72 వ ప్రపంచ సుందరి ( 2025) గా నిలిచారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి హాజరైన ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య ప్రపంచ సుందరివిజేతగా నిలిచిన ఓపల్ సుచాటకు 71వ ప్రపంచ సుందరి క్రిస్టినా పిస్కోవా కిరీట ధారణ చేశారు. ముఖ్యమంత్రి గారి సమక్షంలో మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ ప్రపంచ

2







నగరనిజం
www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

2 సోమవారం,జూన్,2025





మెయిన్ పేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రపంచ సుందరి ఓపల్ సుచాటకు అభినందనలు తెలియజేశారు. మిగతా కేటగిరీల విజేతలకు కూడా అభినందనలు తెలిపారు. "తెలంగాణ సంస్కృతి, వారసత్వం, చరిత్ర, విలువలు, ప్రపంచానికి చాటాం. ప్రపంచ నలుమూలల నుంచి విచ్చేసిన సందర్శకులకు తెలంగాణ రైజింగ్ దార్శనికతను చూపించాం" అని ముఖ్యమంత్రి గారు అన్నారు.చివరి దశలో ఖండాల వారిగా టాప్‌లో నలుగురు విజేతలుగా నిలవగా చివరి పోటీలో ప్రపంచ సుందరి కిరీటం ఓపల్ సుచాటను వరించింది. ఈ 72 వ మిస్ వరల్డ్ పోటీల్లో 108 దేశాల నుంచి కంటెస్టెంట్లు పాల్గొన్నారు. ఈ నెల 7 వ తేదీన ప్రారంభమైన మిస్ వరల్డ్ పోటీల్లో వివిధ కేటగిరీల్లో అనేక దశల్లో విజేతలుగా నిలిచారు. ప్రపంచ సుందరి ఎంపిక అనంతరం హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి గారు మిస్ వరల్డ్ 2025 పోటీలు ముగిసినట్టుగా ప్రకటించారు. పోటీకి హాజరైన కంటెస్టెంట్లు తెలంగాణలోని ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను సందర్శించగా, హైదరాబాద్ ఆతిథ్యం అత్యద్భుతమని కంటెస్టెంట్లు ఆనందం వ్యక్తం చేశారు. "తెలంగాణ జరూర్ ఆనా" నినాదం ప్రస్తుతం విశ్వవ్యాప్తమైంది.





# అమరవీరుల త్యాగాలతో ఉద్యమకారుల పోరాటాలతో ఏర్పడిన తెలంగాణ

- తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు ?
- తెలంగాణ ఉద్యమకారుల కొ-కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్



కందుకూరు,జూన్ 1(నగర నిజం) : అమరవీరుల త్యాగాలతో ఉద్యమకారుల పోరాటాలతో ఏర్పడిన తెలంగాణ అని తెలంగాణ మహేశ్వరం నియోజకవర్గం ఉద్యమకారుల కొ-కన్వీనర్ కాకి నరసింహ ముదిరాజ్ అన్నారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ,అమరవీరుల త్యాగాలతో తెలంగాణ ఉద్యమకారుల పోరాటాలతో తెలంగాణ రాష్ట్రం వచ్చిందని, సకలజనుల సమ్మెతో సబ్బండ వర్గాల ప్రజలతో తెలంగాణ ఆకాంక్ష నెరవేరిందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమకారులు ఎంతో పోరాడి లాటి దెబ్బలుతిని కుటుంబాలను రోడ్ల పైన వదిలేసి జైల్లో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో కృషి చేశారని అన్నారు.గత ప్రభుత్వం, ఇప్పుడున్న ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడున్న ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని,ఉద్యమకారుల తరఫున కోరుతున్నానని పేర్కొన్నారు.అమరవీరుల త్యాగాలతో ఉద్యమకారుల పోరాటాలతో తెచ్చుకున్న తెలంగాణ నేడు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# నేడు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుందాం

- బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చిన నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి



కందుకూరు,జూన్ 1(నగర నిజం) : నేడుమహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మహేశ్వరం,కందుకూరు,బాలాపూర్, సరూర్నగర్,తుక్కుగూడ మున్సిపాలిటీ, బడంగ్పేట్ కార్పొరేషన్ కేంద్రాలతో పాటు పార్టీ కార్యాలయాల వద్ద గ్రామ గ్రామాన స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి పిలుపుమేరకు తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా గులాబీ జెండాలతో పాటు జాతీయ జెండాలు ఎగరవేయాలని ఆయన నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు సూచించారు.ప్రతి ఒక్కరు పాల్గొని ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాదనలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,ఉద్యమ నాయకులు,రచయితలు, మేధావులు,విద్యార్థులు కలసి ప్రజలు ఆంధ్ర పాలకుల నుండి నీళ్లు,నిధులు,నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణలో జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవంగా కేసిఆర్ ప్రభుత్వంలో ప్రకటించడం జరిగిందని,అదే ఆనవాయితీగా నేటి ప్రభుత్వం సైతం కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# కార్మికుల కోసం కర్షకుల కోసం పోరాడేది కేవలం కమ్యూనిస్టు పార్టీని



- సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

నగర నిజం న్యూస్ జూన్ 01.. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్కార్మికుల కోసం కర్షకుల కోసం పోరాడేది కేవలం కమ్యూనిస్టు పార్టీ అని బూజువ పార్టీలలో ఉన్న నాయకత్వం అధికారం కోసం ప్రజలను కార్మికులను ఉపయోగించుకుంటుందని అధికారం వచ్చాక పట్టించుకోకపోవడం ఆనవాయితీగా మారిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు సిపిఐ పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా నిత్యం కార్మికుల గురించి కార్మిక సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని కావున కార్మికులు సిపిఐ వైపు ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారుకా(ప్రామండల్.జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిబాబా కమాన్ ఆటో యూనియన్నూతన సభ్యత్వ కార్యములు పాల్గొన్న మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఇటీవలే సిపిఐ జిల్లా కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన ఉమా మహేష్.కి ఆటో యూనియన్ నాయకులు శాలువాతో సన్మానం చేశారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ మాట్లాడుతూ జవహర్ నగర్ లో ఉన్న ఆటో కార్మికులు హమాలీ కార్మికులు అందరూ ఏఐటీయూసీ లో చేరి సంఘ బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మల నరసింహులు జిల్లా ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి సిపిఐ మండల కార్యదర్శి దర్శనం యాదగిరిమేడ్చల్ జిల్లా గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి వి స్వరూప నాయక్ సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ కె సహదేవ్ అల్వాల్ మండల సిపిఐ కార్యదర్శి అమరావతి బాబు ఆటో యూనియన్ అధ్యక్షులు బద్రి నాయక్ నరసింహ చిన్న లక్ష్మణ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో స్నేహితురాలికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



జూన్,1(నగరనిజం ప్రతినిధి): తమతో కలిసి చదివిన బాల్య మిత్రురాలు కష్టాల్లో ఉందని తెలిసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు.మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలం,పేరూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1994-95 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితురాలికి ఆర్థిక సహాయం చేశారు.తమ స్నేహితురాలు వెంకటగిరి వాస్తవ్యులు మంజుల,ఆమె భర్త ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.ఆ విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు కొంత డబ్బు జమ చేశారు.సేకరించిన 50,000 వేల రూపాయలు నగదును ఆమె స్నేహితురాలు ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు.మిత్ర బృందం ఆమెకు సంఘీభావం ప్రకటిస్తూ ఆమె కుటుంబానికి ఓదార్పునిస్తూ, భవిష్యత్తులో ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని భరోసా కల్పించారు.స్నేహితురాలి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలిచి, అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఆర్.బి శ్రీనివాసులు,సుదర్శన్,చంద్రశేఖర్, రామిరెడ్డి, నరేందర్ రెడ్డి,యాదవ సాగర్,మన్నెంకొండ,మధుసూదన్ రెడ్డి,అనురాధ,కవిత,చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# మానిధులు మాకే కావాలంటూ భద్రాచలం ఎమ్మెల్యే ని కలిసిన కొరిపల్లి శ్రీనివాస్



ఖమ్మం, జూన్ 1:( నగర నిజం బ్యూరో ): దళిత వాడలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలి అంటూ ఈరోజు భద్రాచలం క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ తెల్లం వెంకట్రావు ను మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి వినతి పత్రం అందజేసినకోరిపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో దళితవాడల్లో నివసిస్తున్న 400 నుండి 500 వరకు జనబగలిగిన దళితవాడలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ప్రతీ బడ్జెట్ లో కాగితం మీద చూపిస్తున్నారు కానీ వినియోగం లో మాత్రం వేరే ఇతర కార్యక్రమములకు వినియోగించుకుంటున్నాయి ప్రభుత్వాలు అని ఈ సారి అలా జరగకుండా దళిత వాడల అభివృద్ధి కోసమే వినియోగించ వలసింది గా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రాష్ట్రంలోఉన్నప్రజాప్రతినిధులను అన్ని పార్టీల నాయకులను మేధావులను ప్రజా సంఘాలను కలిసి దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతులు ఇస్తున్నాము.దళిత వాడలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని న్యాయమైన డిమాండ్ తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనం రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికల కల్లా ఇట్టి విషయంపై స్పష్టత ఇవ్వాలని దళితుల న్యాయమైన డిమాండ్ ను తీర్చాలని కోరుకుంటున్నాం అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మెర శ్రీనివాస్ డేవిడ్ రాజ్ కుక్క ముడి సంపత్, దేవరకొండ కిరణ్ ఎనగందుల శ్రీనివాస్ రాందాస్ రమేష్ సీతారాములు తదితరులు పాల్గొన్నారు

# 20 సంవత్సరాల తర్వాత దేవరకద్ర జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జూన్ 1,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 2004-05లో పదోతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం దేవరకద్రలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యను బోధించిన గురువులను శాలువలతో సత్కరించారు. అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు.విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలో గులాబీ నేతకు చోటా...?

- తొండుపల్లి ఇందిరమ్మ కమిటీ పై సీనియర్ కాంగ్రెస్ నేతల మండిపాటు
- గులాబీ నేత పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ ను ఇందిరమ్మ కమిటీలో వేయడం పట్ల నేతల ఆగ్రహం
- అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్న సీనియర్ కాంగ్రెస్ నేతలు పరమేష్, బాత్కు నర్సింహ యాదవ్, కే. నర్సింహ, తుప్పర అశోక్





రాజేంద్రనగర్, జూన్ 1(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో గులాబీ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ కుమారుడు పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ ను ఇందిరమ్మ కమిటీలో సభ్యుడిగా వేయడం పట్ల కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరని ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ నేతలను చిన్నచూపు చూస్తూ ఇందిరమ్మ కమిటీలో ఏక చత్రాధిపత్యం వహిస్తున్నారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం పరమేష్ తో పాటు శంషాబాద్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాత్కు నర్సింహ యాదవ్, కే.నరసింహ, తొండుపల్లి వార్డు అధ్యక్షుడు తుప్పర అశోక్ తదితర కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. ఆదివారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన డీసీసీ కార్యదర్శి పరమేష్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్, కే నరసింహ, వార్డు అధ్యక్షుడు తుప్పర అశోక్.... మాజీ కౌన్సిలర్ కుమారుడైన పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్, వైఖరిని తూర్పారబట్టారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు ఆయన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ ఆయన అనుచరుడైన ప్రవీణ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరలేదని స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేని ప్రవీణ్ గౌడ్ ను ఇందిరమ్మ కమిటీలో సభ్యుడిగా వేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ గౌడ్ స్థానిక కాంగ్రెస్ నేతలను చిన్నచూపు చూస్తూ ఏకచత్రాధిపత్యం వహిస్తున్నారని పరమేష్,బాత్కు నరసింహ యాదవ్, తుప్పర అశోక్, కే నరసింహ మండిపడ్డారు. ఇందిరమ్మ కమిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ దళిత నాయకుడికి చోటు కల్పించినప్పటికీ ప్రవీణ్ గౌడ్ అతన్ని చిన్నచూపు చూస్తూ ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు ప్రవీణ్ గౌడ్, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒంటెద్దు పోకడలు పోతున్నాడని వారు విమర్శించారు. అధికారులు సైతం ఇందిరమ్మ గృహాల మంజూరు విషయంలో కేవలం ప్రవీణ్ గౌడ్, మాటకే విలువ ఇస్తున్నారని వాపోయారు.కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని వ్యక్తికి ఇందిరమ్మ కమిటీలో చోటు ఏ విధంగా కల్పిస్తారని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పరమేష్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాత్కు నరసింహ యాదవ్, కే.నరసింహ, వార్డు అధ్యక్షుడు తుప్పర అశోక్ తదితరులు మండిపడ్డారు. గులాబీ పార్టీకి చెందిన నాయకుడికి ఇందిరమ్మ కమిటీలో చోటు కల్పించడంతో నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీతో సంబంధం లేని ప్రవీణ్ గౌడ్ ను తక్షణమే ఇందిరమ్మ కమిటీ నుండి తప్పించాలని పరమేష్,బాత్కు నరసింహ యాదవ్, కే నరసింహ, తుప్పర అశోక్ తదితర నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేతలు ఎంఏ ఖదీర్, పి.నరసింహ తదితర నేతలు పాల్గొన్నారు.



# శంషాబాద్ ఎయిర్ పోర్టులో విష సర్పాల పట్టివేత

- బ్యాంకాక్ నుండి ముంబాయి కి తరలిస్తున్న ముఠా
- శంషాబాద్ విమానాశ్రయంలో నిందితుల ఆట కట్టించిన కస్టమ్స్ అధికారులు
- 37 విష సర్పాలతో పాటు తాబేళ్లను స్వాధీనం చేసుకున్న కస్టమ్స్ అధికారులు
- షేక్ నిజాముద్దీన్, షేక్ అల్తాఫ్ అరెస్ట్





రాజేంద్రనగర్, జూన్ 1(నగరనిజం ప్రతినిధి):విదేశాల నుండి శంషాబాద్ విమానాశ్రయం మీదుగా ముంబాయి కి విష సర్పాలను తరలిస్తున్న ముఠా ఆట కట్టించారు కస్టమ్స్ అధికారులు. ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన కస్టమ్స్ అధికారులు... వారి వద్ద నుండి 37 విష సర్పాలతో పాటు తాబేళ్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చిన షేక్ నిజాముద్దీన్, షేక్ అల్తాఫ్ అనే ఇద్దరు నిందితులు తమ లగేజీ బ్యాగుల్లో విష సర్పాలతో పాటు తాబేళ్లను వెంట తీసుకొచ్చారు. అయితే శంషాబాద్ విమానాశ్రయంలో వీరి లగేజీ బ్యాగులను స్కానింగ్ చేసిన కస్టమ్స్ అధికారులు... లగేజీ బ్యాగుల్లో విష సర్పాలు, తాబేళ్లను చూసి నివ్వెర పోయారు. ఈ మేరకు నిందితుల వద్ద నుండి 37 విష సర్పాలతో పాటు తాబేళ్లను స్వాధీనం చేసుకున్న కస్టమ్స్ అధికారులు.... షేక్ నిజాముద్దీన్, షేక్ అల్తాఫ్ ను అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. నిందితులు బ్యాంకాక్ నుండి వీటిని హైదరాబాద్ మీదుగా ముంబాయి కి తరలిస్తున్నట్లుగా గుర్తించారు. ఈ ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో కలకలం రేపింది.

# రేషన్ దుకాణాల వద్దే పంపిణీ చేయడం వల్ల అక్రమాలు తగ్గుతాయి

- మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి జూన్ 1 (నగరనిజం న్యూస్ ): రేషన్ దుకాణాల వద్దే పంపిణీ చేయడం వల్ల అక్రమాలు తగ్గుతాయని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, మంత్రి నిమ్మల రామానాయుడు మహిళా లబ్దిదారులకు బియ్యం, చీర అందజేశారు. పాలకొల్లులో శ్రీనివాస్ వర్మతో కలిసి రేషన్ పంపిణీని ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. గతంలో ఒక సెంటర్ లో వ్యాను ఆపి.. అక్కడే రేషన్ పంపిణీ చేసేవారని అన్నారు. గత ప్రభుత్వం ఇంటి వద్దకి రేషన్ పంపిణీ చేయలేదని, రేషన్ తీసుకోవాలంటే పనులు మానుకోవాల్సి వచ్చేదని అన్నారు. రేషన్ బియ్యం అక్రమాలు చేసి, వేల కోట్లు దారి మళ్లించారని మండిపడ్డారు. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకుల పంపిణీ జరుగుతుందని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

- గజ్జెల కాంతం, పిడమర్తి రవి.



హైదరాబాద్ జూన్ 1 (నగరనిజం న్యూస్ )తెలంగాణ ఉద్యమకారుల కోటాలో తెలంగాణ ఉద్యమకారుడు అద్దంకి దయాకర్ కు, మాదిగ సామాజిక వర్గం నుండి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు మంత్రివర్గం లో స్థానం కల్పించాలని తెలంగాణ ప్రజాసంఘాల జె ఏ సి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం మరియు ఓ యు జె ఏ సి రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేసారు. ఆదివారం తెలంగాణ ఉద్యమ కారుల రౌండ్ టేబుల్ సమావేశం హైద్రాబాద్ లక్డికా పూల్ లోని హోటల్ అశోక నందు తెలంగాణ ప్రజాసంఘాల జె ఏ సి రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతం మరియు ఓ యు జె ఏ సి రాష్ట్ర చైర్మన్ పిడమర్తి రవిగార్ల ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల కాంతం మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం ఉన్న మాదిగలకు రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన విద్యావంతులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు అవకాసం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూనే మాల సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమ కారులు అయినటువంటి అద్దంకి దయాకర్ కు మంత్రివర్గంలో చోటు కల్పించి తెలంగాణ ఉద్యమకారులను గౌరవించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కు విజ్ఞప్తి చేసారు.డాక్టర్ పిడమర్తి రవి మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం చేసిన తెలంగాణ ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలము ఇళ్లు కట్టుకొనుటకు 25 లక్షల రూపాయలు ను అందించాలని, ఆలాగే ఉద్యమ కారులకు 25 వేల రూపాయల పెన్షన్ ను ఇవ్వాలని, ఉద్యోగ నియామకాలలో ఉద్యమ కారులకు అవకాశం కల్పించాలని, కార్పోరేషన్ పదవులలో ఉద్యమ కారులైనా మాదిగలకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, మీసాల మల్లేశం, బొంకూరి సురేందర్ సన్ని, డాక్టర్ సంజీవ్ నాయక్,కోల శ్రీనివాస్, గజ్జెల ఆనందరావ్, గజ్జెల మల్లికార్జున్, బోరెల్లి సురేష్, క్యాదాసి ప్రభాకర్, సముద్రాల అజయ్, సుద్దాల లక్ష్మణ్, దేవరకొండ నరేష్, బొమ్మెర స్టాలిన్, నిమ్మల వీరన్న మీసాల మహేష్, గోసికి శంకర్, నీరుకుల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా నర్సింగ్ ఆఫీసర్లకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శుభాకాంక్షలు తెలిపారు.





( నగర నిజం ) రిపోర్ట్ శ్రీను నాడు కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా, నర్సులే రోగులకు సేవలు అందిస్తున్నారని, కోట్ల మంది పేషెంట్ల ప్రాణాలు కాపాడటంలో కీలక పాత్రను పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు.ప్రభుత్వ వైద్య రంగంలో నర్సింగ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు.గతేడాది 6956 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేశామని, మరో 2322 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.రెండేండ్లలోనే 9 వేలకుపైగా పోస్టులను భర్తీ చేసి, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నర్సులకు ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు.దేశ, విదేశాల్లో నర్సింగ్‌కు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, 16 ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలను ఇక్కడి యువతకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.గ్రామీణ యువతులను నర్సులుగా తీర్చిదిద్ది, దేశ విదేశాల్లో వారికి ఉద్యోగావకాశలు కల్పించే చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రభుత్వ నర్సింగ్ ఆఫీసర్లకు ప్రమోషన్లు ఇచ్చి, వారి ఆకాంక్షలను నెరవేర్చామన్నారు. భవిష్యత్తులోనూ నర్సింగ్ ఆఫీసర్లకు అండగా ఉంటామని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రయత్నిస్తామన్నారు.ప్రభుత్వ హాస్పిటళ్లకు వచ్చే పేషెంట్లకు సేవలు అందిస్తున్న నర్సులకు మంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఎంతో మంది నర్సులు పేషెంట్లతో ప్రేమగా మాట్లాడి, వారికి మనో ధైర్యాన్ని కల్పిస్తున్నారని.. అలాంటి నర్సులను మిగతా వారు కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఒత్తిడి, బాధలో ఉంటారని.. అలాంటి వారితో ఒక్కమాట ప్రేమగా మాట్లాడితే ఎంతో ఉపశమనం పొందుతారని మంత్రి గుర్తు చేశారు.నర్సుల పని ఒత్తిడిని పేషెంట్లు, వారి కుటుంబ సభ్యులు కూడా అర్థం చేసుకుని, వారికి సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

# చెట్ల పరిరక్షణకు పటిష్ట చట్టం చేయండి

- రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా హామీ ఇవ్వండి
- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్



హైదరాబాద్, జూన్ 01, (నగరనిజం న్యూస్ ): అందాల పోటీలకు ప్రాధాన్యమిస్తున్న తెలంగాణ ప్రభుత్వం, ప్రకృతి పరిరక్షణ పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్" తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. పచ్చదనాన్ని కాపాడటానికి బదులు, చెట్ల నరికివేత యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వ్యవస్థాపక అధ్యక్షులు రంగయ్య మండిపడ్డారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానైనా చెట్ల పరిరక్షణకు పటిష్టమైన చట్టాన్ని రూపొందించాలని ఆయన తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేశారు.

**• నిరంతర చెట్ల విధ్వంసం - కొన్ని ఉదాహరణలు:**

రంగయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో పచ్చదనం పట్ల వివక్ష కొనసాగుతోందని పలు సంఘటనలను ఉదాహరణగా చూపారు. 6 నెలల క్రితం బాలానగర్ ప్రాంతంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో భారీ చెట్లు నెలకూలాయి. అదే సమయంలో చిక్కడపల్లి ప్రాంతంలో ఒక ప్రభుత్వ కార్పొరేషన్ చెందిన ప్రాంగణంలో పదుల సంఖ్యలో చెట్లు మాయమయ్యాయి. అంతకుముందు తెలంగాణ లేబర్ కమీషన్ కార్యాలయంలో వందల సంఖ్యలో చెట్లు మంటల్లో ఆహుతయ్యాయి. కూకట్‌పల్లి ప్రాంతంలో లక్షల చెట్లతో నిండిన ఒక ప్రాంతం పచ్చ విధ్వంసానికి గురవుతోందని, దీనిపై అనేకమంది అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంఘటనలు రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని ఆయన అన్నారు.

**• ప్రభుత్వ నిర్లక్ష్యంపై EPDC ప్రశ్నలు:**

సమాజం సుభిక్షంగా ఉండాలంటే పర్యావరణం సమతుల్యంగా, ప్రకృతి పటిష్టంగా ఉండాలని, అందుకు చెట్ల సంఖ్య నిండుగా ఉండాలని పేర్కొంది. కానీ, రాష్ట్రంలో అందుకు భిన్నంగా పచ్చదనం పట్ల వివక్ష కొనసాగుతోందని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కొందరి నాయనానందం కోసం అందాల పోటీలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన తెలంగాణ సర్కారు ప్రకృతి అందం కోసం ఎందుకు పూనుకోవడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.గుడి, బడి, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులతో పాటు ప్రైవేట్ ప్రాంతాల్లో కూడా చట్టానికి విరుద్ధంగా చెట్ల నరికివేత కొనసాగుతున్నా పట్టించుకునే వ్యవస్థ లేదన్నారు. ఒకవైపు పచ్చదనం లోపంతో అనేక రకాల కాలుష్యాలు సమాజాన్ని పట్టి పీడిస్తున్నా పాలకుల్లో చేతన కనిపించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. నెలరోజుల అందాల పోటీలతో సమాజానికి ఒనగూడిన ప్రయోజనం ఏమిటో పాలకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదే ప్రకృతి పరిరక్షణతో అందివచ్చే ప్రయోజనం, లోపంతో జరిగే నష్టం ఏమిటో చెప్పే సమాధానం కౌన్సిల్ దగ్గర ఉందని రంగయ్య ఘాటుగా పేర్కొన్నారు.

**• వాల్టా చట్టం మనుగడపై సందేహాలు:**

అసలు ఈ రాష్ట్రంలో వాల్టా చట్టం మనుగడలో ఉన్నట్టా? లేనట్టా? అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో UBD (అర్బన్ బయో డైవర్సిటీ) అధికారులు, ఫారెస్ట్ అధికారులు వాల్టా చట్టాన్ని వారి స్వలాభానికి ఉపయోగించుకుంటున్నారే తప్ప, చెట్ల సంరక్షణ చేస్తున్నారన్న భరోసా కనిపించడం లేదని వాపోయారు.

**• ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మూసీనది ప్రక్షాళన, హైడ్రా వ్యవస్థతో చెరువుల సంరక్షణ జరుగుతుందనుకున్న ఆశ కూడా తేలిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని రంగయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గతానికి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణకు ఆశలు కల్పించారని, కానీ అధికారుల తీరుతో ప్రకృతి విధ్వంసం ఆగడం లేదని అన్నారు.ప్రభుత్వం తన చిత్తశుద్ధి ప్రదర్శించి, ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెట్ల పరిరక్షణకు ఒక పటిష్ట చట్టం హామీ ఇవ్వాలని తెలంగాణ సర్కారుకు విజ్ఞప్తి చేస్తోంది. లేదంటే, రాబోయే తరాలు తీవ్ర పర్యావరణ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని రంగయ్య హెచ్చరించారు.

# ఆందోల్ రేగోడ్ మండల తాటిపల్లి గ్రామానికి చేసింది కాంగ్రెస్ కార్యకర్త చాకలి యాదయ్య అకస్మాత్తుగా మరణించడం జరిగింది



( నగర నిజం ) రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా విషయం తెలుసుకున్న త్రిషమ్మ గారు వెంటనే స్పందించి రాజనరసింహ ఫౌండేషన్ తరపున అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రావు, సీనియర్ నాయకులు షుభాష్ రావు కాశీనాథ్ పటేల్ ,సురేష్,నెంబర్ మాణికయ్య సంతోష్,మారుతి, బాగరాజు,భషయ్య,ప్రవీణ్ రావ్ ,దిగంబర్ రావ్ ,బస్వరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.త్రిషమ్మ ఆదేశాల మేరకు రాజనర్సింహ ఫౌండేషన్ సభ్యులు శివాజీ రావు పటేల్ ముఖీమ్ గారు ఆర్థిక సహాయాన్ని అందిచడం జరిగింది..!!ఆర్థిక సహాయం అందించిన వైద్యశాల మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ గారికి త్రిష దామోదర గారికి తాటి పల్లి కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు

# ఖుషీ చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి

- బాలాపూర్ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యం అన్న హాస్పిటల్ డైరెక్టర్




మీర్పేట్ జూన్ 1 ( నగర నిజం)మహేశ్వరం నియోజకవర్గం,మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని బాలాపూర్ మిధానీ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఖుషీ చిల్డ్రన్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి. తక్కువ ధరకు మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించాలని హాస్పిటల్ యజమానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. 24ఐ7 మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని హాస్పిటల్ డైరెక్టర్ తెలిపారు. అనుభవజ్ఞులైన డాక్టర్లచే చుట్టు పక్కల ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన వైద్యం అందించాలని తమ లక్ష్యమని తెలిపారు. అత్యాధునికమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని అత్యవసర సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చిల్డ్రన్స్ కేర్ తో పాటు, వైద్య సేవలు పిల్లలకు,పెద్దలకు హాస్పిటల్ లో అందుబాటు లో ఉన్నాయని ప్రజలు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,మాజీ కార్పొరేటర్,మహిళా అధ్యక్షురాలు సునీతా,జాగృతి నాయకుడు నవీన్,తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ శ్రీ శ్రీ వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గం ఎన్నిక



(నగర నిజం ) రిపోర్ట్ శ్రీను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వీరశైవ లింగాయత్ సమాజం కార్యవర్గాన్ని మండల క్రమశిక్షణ కమిటీ సభ్యులు మల్లికార్జున్ పాటిల్, సుధీర్ పాటిల్, సిద్దన్న పటేల్, బస్వరాజ్ పటేల్, సుభాష్ పాటిల్, కేదరినాథ్ పటేల్ ఆధ్వర్యంలో శనివారం వీరభద్రేశ్వర ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,మండల వీరశైవ లింగాయత్ సమాజం గౌరవ అధ్యక్షుడిగా రాయికోడ్ గ్రామంకు చెందిన గండ్ల శివకుమార్, అధ్యక్షుడిగా పి.సంగమేశ్వర్ పాటిల్(మహ్మదాపూర్), ఉపాధ్యక్షుడిగా రొడ్డ శ్రీనివాస్(చెర్ల రాయిపల్లి),ప్రధాన కార్యదర్శి గా ఎం.సంగమేశ్వర్(పంపాడ్), కార్యదర్శిగా ఎం.సంగయ్య స్వామి(ధర్మపూర్),కోశాధికారిగా బస్‌లింగప్పా(పిప్పడ్ పల్లి), మండల యూత్ అధ్యక్షుడిగా మొట్ల కుంట సంగమేశ్వర్(రాయికోడ్), ప్రధాన కార్యదర్శిగా షెట్కార్ రాజు(నల్లంపల్లి), మండల ధార్మిక ప్రచార కమిటీ అధ్యక్షుడిగా బిరాద్దార్ హన్మంత్ రావు పటేల్(ధర్మపూర్),కార్యదర్శిగా హరి నేత్రయ్యస్వామి(సిరూర్),ఉప కార్యదర్శిగా ఏ.బస్వరాజ్(ఇటికేపల్లి) ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలవీరశైవ లింగాయత్ సమాజం పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ దేశ మూల వాసులం మనమే

● బామ్ సేఫ్ సి ఈ సి సభ్యులు నల్లా శ్రీధర్







ఖమ్మం : జూన్ 1( నగర నిజం బ్యూరో ) ప్రస్తుతం ఓ బీసీలు ఎస్సీలు ,ఎస్టీలు గానే కాకుండా మతం మార్చుకున్న ముస్లిం మైనార్టీలు సైతం ఈ దేశ మూల వాసులు , డిఎన్ఏ టెస్ట్ ద్వారా శాస్త్రీయంగా నిరూపితమైన వాస్తవమైన విషయం మనమే ఈ దేశం మూల నివాసులం అని బామ్ సేఫ్ కేంద్ర కమిటీ ( సి ఈ సి ) సభ్యులు నల్లా శ్రీధర్ స్పష్టం చేశారు. మహత్తరమైన సాంఘిక జీవనం , అద్భుతమైన నాగరికత తో విలసిల్లిన హరప్పా నిర్మాణ కర్తలం, భూమిపుత్రులం , ద్రావిడ జాతి వారం కూడా మనమే అలాంటి మనం సంఖ్యాకారీత్యా అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ బానిసలుగా , బాధితులుగా ఉండటం విద్య నుండి దూరం కావటం ఒక ముఖ్య కారణం అని చెప్పారు. ఆదివారం ఖమ్మం నగరంలోని టిటిడిసి సమావేశ మందిరంలో ఒక్కరోజు బామ్ సేఫ్ కేడర్ శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇతర దేశాల నుండి వలస వచ్చిన ఆర్యులు మన జీవన విధానాన్ని మన నాగరికతను ధ్వంసం చేసి , మళ్లీ మనం యుద్ధం చేయకుండా కుల వ్యవస్థను , మనుధర్మాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. చరిత్ర ను చదవటంతో పాటు అవగాహన చేసుకోవాలి , దానితోపాటు మన బానిసత్వాన్ని , మన వెనుకబాటు తనాన్ని వదిలించుకో దలుచుకున్న ప్రతి ఒక్కరూ గణతంత్ర వ్యవస్థనుండి రాజ్యాల వ్యవస్థ వరకు కొనసాగిన చరిత్రను , ఆర్యుల కుట్రను అవగతం చేసుకోవటం ఎంతో అవసరమన్నారు. వీటన్నిటితో పాటు సమాంతరంగా బామ్ సేఫ్ ఆలోచన విధానం గ్రహించాలని , మరో సామాజిక ఉద్యమానికి బాటలు వెయ్యాలని పిలుపునిచ్చారు.రాజీ పడే జాతి అంతమవుతుందని , సమస్యల పరిష్కారానికి యుద్ధం చేసే జాతి తన మనుగడతోపాటు చరిత్రను లికిస్తుందన్నారు. బామ్ సేఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు విజయ కుమారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు తల మానికం వంటి మహా జనపదాలు మాతృ స్వామిక తత్వంతో నిజమైన వసుదైక కుటుంబం వలే జీవిస్తుంటే స్త్రీలకు ఎలాంటి విలువలు లేని మనుధర్మ శాస్త్రాన్ని , కులాన్ని మన మీద రుద్దిన విదేశీ ఆర్యులు మూల నివాసులమైన మనలను రాజ్యాధికారానికి దూరం చేశారని , బానిసలుగా పడి , జీవించే విధంగా మనలను మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు క్యాన్సర్, ఎయిడ్స్ , కరోనా కంటే ప్రమాదకరం మనువాదమని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు పాలకులుగా ఉన్న మనం నేడు పాలీతులుగా దేనికి ఉన్నాము అనేది తెలుసుకోవాలంటే ముందుగా మనం చరిత్రను చదువుకోవాలని ,చదువుకోవటమే కాకుండా క్షుణ్ణంగా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. తొలుత సామాజిక ఉద్యమకారుల చిత్రపటాలకుపూలమాలలు వేసి , నివాళులు అర్పించారు. వీర నారీమణుల ఆశయ సాధన సమితి సహకారంతో జరిగిన కార్యక్రమంలో బామ్ సేఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండా పెద్దన్న , సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా , నాయకులు ప్రమీల, త్రివేణి ,భవాని ,సరోజని లక్ష్మి లలిత కల్పన స్వాతి మేఘన కృష్ణవేణి బహుజన జేఏసీ నాయకులు బానోతు బద్రు నాయక్ నాయకులు మీగడ రామారావు రవి సోమ్లా సైదులు నాయక్ వీరన్న మురళి శ్రీనివాస్ నాగరాజు మాతృ నాయక్ సంజీవరావు పగిడిపల్లి నాగేశ్వరరావు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి రాజేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: జూన్ 1,( నగర నిజం బ్యూరో ):ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని పెద్దతండా,సాయి ప్రభాత్ నగర్ కి చెందిన నిరుపేద కుటుంబం అయిన భూక్యా.రాము(లేటు) అనూష ల కుమార్తె భూక్యా.రాజేశ్వరి(10) ఇటీవల రోడ్ ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు అయి కాలు మూడు చోట్ల ఫ్రాక్చర్ అయి కాలు కి రాడ్ వేయగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక నాయకులు బానోత్.కిషోర్,బానోత్.హరినాథ్,పూల్ చంద్ ల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయలు అందించారు.వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్ళెం.శేష్ రెడ్డి సంతోష్ కుమార్ రూప్ సింగ్ మోహన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పణ



గజ్వేల్ ప్రజ్ఞాపూర్,మే,31,(నగర నిజం): గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ని గుండనపల్లి గ్రామంలో శ్రీ నల్లపోచమ్మ తల్లికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ నల్ల పోచమ్మ తల్లి మా కుల దైవమైనటువంటి అమ్మవారికి ఆనవాయితీగా వస్తున్నటువంటి మా కుల దైవం శ్రీ నల్ల పోచమ్మ తల్లి 12 సంవత్సరాల తర్వాత జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరుపుకొని తల్లికి బోనాలు నైవేద్యం సమర్పించడం జరిగిందని అన్నారు. తల్లి అనుగ్రహంతో మా గ్రామంలో పాడి పశువులు పాడి పంటలు సకాలంలో పండడం వలన మా యొక్క ఆర్థిక పరిస్థితులు మెరుగై పిల్లాపాపలతో సుఖసంతోషాలతో గడుపుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. గుండనపల్లి లో ప్రతి ముదిరాజ్ కుటుంబాలకు తల్లి యొక్క అనుగ్రహం ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మహిళలు బోనాలతో అంగరంగ వైభవంగా కనుల విందుగా శ్రీ నల్ల పోచమ్మ తల్లి బోనాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు నాగరాజు, కుమార్, నరేష్, భీమయ్య, సాయిలు, శ్రీను, రాజు, కనకయ్య , నరసింహులు, సత్యనారాయణ,ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు, ముదిరాజ్ సంఘం మహిళలు ,తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్,1,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్16వ వార్డు చెందిన నర్సి దామరకుంట ఐలమ్మ ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేతి రెడ్డి వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించడం జరిగింది అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ సాయిలు, భూమని ప్రశాంత్, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# చేగూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ యం శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో

● చేగూరు గ్రామంలో 10వ ప్రీమియర్ లీగ్ క్రికెట్ జట్ల క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్











షాద్నగర్ ప్రతినిధి జూన్ 1 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం చేగూరు గ్రామంలో 10వ ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఆరు జట్ల కెప్టెన్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ అభినందించారు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారనీ అన్నారు. ఉమ్మడి మండలాల్లో స్టేడియం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. .ఆటలు మానసిక ఆనందంతో పాటు దేహదారుఢ్యం , సంపూర్ణ ఆరోగ్యం పొందడానికి దోహదపడుతుందన్నారు.వేసవి సెలవుల్లో యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, ఎస్ బి పల్లి మాజీ సర్పంచ్ ఆంబటి ప్రభాకర్, చాకలి దాని గుట్ట తాండ మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, జట్టా శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఎం భాస్కర్ గౌడ్, ఆవుల శివశంకర్, పెబ్బే శ్రీశైలం, పబ్బే రవితేజ, గుండాల సాములయ్య, గుండాల వేణుగోపాల్, చేగుర్ రేషన్ డీలర్లు ఎన్ శ్రీనివాస్ గౌడ్, గునుగుర్తి దశరథ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధరూర్ సతీష్, పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, సిద్ధాపూర్ శేఖర్ రెడ్డి, నవపేట్ రవీందర్ గౌడ్, బుగ్గ శ్రావణ్, బుగ్గ సాలయ్య, జటావత్ లక్ష్మణ్ నాయక్, గునుగుర్తి రాజశేఖర్, చిర్ర నరసింహ, అన్నార నరసింహ గౌడ్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, బుయ్యని శ్రీకాంత్ గౌడ్, మంగళ శ్రీనివాస్, కారోబార్ భీమేష్, ఏ నరేష్, కారోబార్ సిద్ధూ, మంగలి నరేష్, వెంకట్ చారి, నవపేట్ తేజ గౌడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సొంతింటికల నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

● పులిమామిడి మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మునగాల రమేష్ చారి



మహేశ్వరం జూన్ 01 (నగరనిజం) :పేదలకు సొంతింటి కలలు నిజం చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పులిమామిడి మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మునగాల రమేష్ చారి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పరిధిలోని పులిమామిడి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు పత్రాలు అందించి ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా శంకుస్థాపనలు కార్యక్రమాలు వేగంగా కొనసాగిస్తున్నాయన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తు సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుక్క పాండురంగ రెడ్డి, పాపగల రవీందర్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో అడ్వాన్స్ సప్లమెంటరీ (ఎస్ ఎస్ సి) పదవ తరగతి పరీక్ష కేంద్రం వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్-2023 సెక్షన్ అమలు

● పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ 1,(నగరనిజం): సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, ఐపీఎస్., అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ తేదీ: 03-06-2025 నుండి 13-06-2025 వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ (ఎస్ ఎస్ సి) పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలు1 గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ సిద్దిపేట్.2 జిల్లా పరిషత్ హై స్కూల్ ఇంద్రానగర్ సిద్దిపేట్. 3 తెలంగాణ మోడల్ స్కూల్ గజ్వేల్.4 జడ్పీహెచ్ఎస్ (బి ) ప్రజ్ఞాపూర్.పరీక్ష కేంద్రం వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్-2023 సెక్షన్ విదించనైనది, తేది 03-06-2025 నుండి 13-06-2025 వరకు ఉదయం 0700 నుండి మధ్యాహ్నం 3:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రత చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, మరియు పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరీక్ష కేంద్రం వద్ద పట్టిఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని కమిషనర్ మేడమ్ సూచించారు.

కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక చేయూత



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్ ,1,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డుకు దామరకుంట ఐలమ్మ గత కొద్ది రోజుల కింద చనిపోయిందని తెలవగానే మానవతా దృక్పథంతో తోచిన సహాయం అందించినటువంటి మన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ యువనాయకులు సిద్దిపేట్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి సంతోష్.ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ 16 వార్డు అధ్యక్షులు డాకని బిక్షపతి, డాకనిస్వామి, భూమిని ప్రశాంత్, చేతుల మీదుగా అందించడం జరిగింది

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# చేగుర్ గ్రామంలో ఘనంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, మహిళలు





షాద్నగర్ ప్రతినిధి జూన్ 1 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదవాడి సొంతింటి కల ఊహ గానే మిగల కుండా అర్హులైన ప్రతీ కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టాలని బాధ్యతగా భావించిన సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని అన్నారు.త్వరలోనే మరి కొన్ని ఇండ్లు అదనంగా తీసుకొచ్చి అర్హులైన పేదలకు కానుకగా అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో చేగూర్ స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీ వీణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, మాజీ సర్పంచ్ గురురాజరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య, ఎం రాజు గౌడ్, మంకాల శ్రీశైలం ఆవుల శివశంకర్, ధరూర్ సతీష్, ఎం శ్రీనివాస్ గౌడ్, పబ్బే శ్రీశైలం, ఎం భాస్కర్ గౌడ్, పబ్బే రవితేజ, మల్లపురం యాదయ్య, ఎం యాదగిరి గౌడ్, గునుగుర్తి రాజశేఖర్, వెంకట్ చారి, కావాలి భీమయ్య, మైనార్టీ నాయకుడు ఎండి కాలేజ్, ఎండి అనాజ్, గ్రామపంచాయతీ కారోబార్ భీమేష్, మంగలి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తిగుల్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన తన్నీరు హరీష్ రావు





జగదేవపూర్ మండలం, జూన్, 1,(నగరనిజం): తిగుల్ గ్రామంలోని నూతనంగా నిర్మించిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ తల్లి విగ్రహ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లతో కలిసి పార్టీ కార్యాలయ భవనం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం మీరు హరీష్ రావు మాట్లాడుతూ తిగుల్ గ్రామ బి ఆర్ఎస్ పార్టీ భవనాన్ని నిర్మించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. వారి యొక్క కృషి పట్టుదల తీసుకొని ప్రతి మండలాలలో గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలను కోరారు. మన గజ్వేల్ నియోజకవర్గంలో తిగుల్ గ్రామం అంటేనే ఒక ఆదర్శ గ్రామంగా నిలిచిందని తెలిపారు. అనంతరం

తిగుల్ గ్రామానికి చెందిన బాల్ రెడ్డి అనే టీచర్ రిటైర్డ్ 20 సంవత్సరాలు గడించిన ఇంకా విద్యార్థులకు ఉచితంగా విద్యాబోధన చేస్తున్న సందర్భంగా వారి సేవలను గుర్తుచేస్తూ వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో గొర్రె పిల్ల ,గొంగిడితో తన్నీరు హరీష్ రావును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ రెడ్డి, భూమయ్య అశోక్ గుప్తా, ఎల్లారెడ్డి, ఇతర మండలాల అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# వెంకమ్మగూడ గ్రామాల్లోఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ యం శివ శంకర్ గౌడ్







షాద్నగర్ ప్రతినిధి జూన్ 1 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కోసం వచ్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఊరురా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. వెంకమ్మగూడ, ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఏం ప్రియాంక గౌడ్, ఏం శివశంకర్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, కొడిచర్లా మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల బుచ్చయ్య ,మంకాల శ్రీశైలం, గుండాల సాములయ్య, గుండాల వేణు, చిర్ర నరసింహ, జట్ట శ్రీశైలం, వడ్డే నారాయణ, వడ్డే శ్రీనివాస్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, గుండాల అనిల్ ,శ్రీకాంత్ గౌడ్, వడ్డే శ్రీను, మొగిలిగిద్ద మాధవులు గౌడ్, తదితరులున్నారు.



# నూతన ఎస్ హెచ్ ఓ మహేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసిన హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ గౌడ్, పోలీస్ సిబ్బంది







షాద్ నగర్ ప్రతినిధి జూన్1 నగర నిజం: రాచకొండ పరిధిలోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ టి మహేందర్ గౌడ్ ను బాధ్యతలు స్వీకరి సన్మానించిన ఆనంద్ గౌడ్, ఆదివారం నాడు మర్యాద పూర్వకంగా కలువడం జరిగింది. నూతన బాధ్యతలు స్వీకరించిన విమలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల శాంతి భద్రతల విషయం గురించి చర్చించడం జరిగింది, బంట్వారం మండల ప్రజలు, యూవకులు,మేము మీకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని వివరించడం జరిగింది. మండల ప్రజలు పాత్రికేయులు ప్రజా సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు మండల ప్రజలందరూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్ హెచ్ ఓ టి మహేష్ గౌడ్, విమల కోరారు.

# ఖరీఫ్ లోరైతులను ఆదుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి : సిపిఐ



కొల్లాపూర్ మే1 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)ఖరీఫ్ సాగులో జిల్లా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే ప్రణాళిక సిద్ధం చేయాలనిఏఐటియుసీ జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ జిల్లా కార్మిక సభ్యులు కే శ్రీరామ్, భారత జాతీయ మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు, సిపిఐ కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ డిమాండ్ చేశారు. పానగల్ మండలం కేతేపల్లిలో సిపిఐ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈసారి మే నెలలో ముందుగానే వర్షాలు పడ్డాయని రైతులు ఖరీఫ్ సాగుకు పొలాలను దున్నడం ప్రారంభించారన్నారు. జిల్లాలో వరి వేరుశనగ మొక్కజొన్న కంది తదితర పంటలను సాగు చేస్తారని, నాణ్యమైన, అవసరమైన అన్ని రకాల విత్తనాలను 50 శాతం సబ్సిడీపై అందించేందుకు సిద్ధం చేయాలన్నారు. ప్రతి ఏడు నకిలీ విత్తనాల బెడద రైతులను వేధిస్తోందని, నకిలీ విత్తనాలు విక్రయిదారులపై ఉక్కు పాదం మోపాలన్నారు. అవసరమైన రసాయనక ఎరువుల నిల్వలను ఉంచాలన్నారు. 45% మంది రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ కాలేదన్నారు. వారికిఖరీఫ్ పంటల సాగు కు బ్యాంకుల్లో రుణం ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. 70% మంది రైతులకు రైతుబంధు అందలేదన్నారు. రుణమాఫీ కాని వారికి వెంటనే 2,00,000 రుణమాఫీ చేయాలని, రైతుబంధు నిధులు వెంటనే ఖాతాల్లో జమ చేయాలన్నారు. జూన్ 1వ తేదీ వచ్చిన ఖరీఫ్లో పండించిన ధాన్యం కొనుగోలు పూర్తి కాలేదన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో నిద్రాహారాలు మాని కాపలా కాస్తున్నారన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడవడంతో రెండు నుంచి ఐదు కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఈ దోపిడీని ఆపాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు వెంటనే చెల్లించి రైతుల ఖరీఫ్ సాగుకు సహకారం అందించాలన్నారు. కాంగ్రెస్తో సిపిఐ పొత్తు ఎన్నికల వరకు మాత్రమేనని, ప్రజా సమస్యలపై రాజీలేదన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు సిపిఐ కి కాంగ్రెస్ తో పొత్తు ఉన్నందునే ధాన్యం కొనుగోలు లో కాంగ్రెస్ వైఫల్యం పై మాట్లాడలేదని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఖండించారు.వనపర్తి గోపాల్పేట పానగల్ పల్లి మండలాల్లో సిపిఐ బృందాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనాలని డిమాండ్ చేశాయని గుర్తు చేశారు. ఏనాడు రైతులు, కూలీలు ప్రజాసమస్యలను పట్టించుకోని పార్టీలకు చెందిన కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని, సిపిఐ ఎవరి పక్షమా ప్రజలకు తెలుసు అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, మాజీ వార్డు సభ్యుడు కమ్మావుల పెంటయ్య నాయకులు పెద్ద హనుమంతు, కుర్వ హనుమంతు, చిన్న కుర్మయ్య, మాల కురుమయ్య, చిన్న ఎల్లయ్య, కోటయ్య, శేషయ్య, మహిళా సమాఖ్య సభ్యులు రాములమ్మ, అంజన్నమ్మ, అలివేల, లక్ష్మి, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముచ్చింతల్ స్వర్ణ భారత్ ట్రస్టుకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు రాక

- **వృత్తి విద్యలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులతో వెంకయ్య నాయుడు ముఖాముఖి**





రాజేంద్రనగర్, జూన్ 1(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని ముచ్చింతల్ స్వర్ణ భారత్ ట్రస్ట్ ను నేడు (సోమవారం నాడు) భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సందర్శిస్తారని ట్రస్టు నిర్వాహకులు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ చాప్టర్ స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ వృత్తి విద్య కోర్సుల్లో శిక్షల పూర్తి చేసుకున్న విద్యార్థులతో వెంకయ్యనాయుడు ముఖాముఖి లో పాల్గొంటారని వారు వెల్లడించారు. సోమవారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ప్రకటించారు. ఉదయం 9 గంటలకు అల్పాహారం అనంతరం నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనే వెంకయ్య నాయుడు... శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులతో ఇంటరాక్షన్ అవుతారని స్వర్ణ భారత్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

# నేడు శంషాబాద్ అయ్యప్ప దేవాలయం వార్షికోత్సవం వేడుక



రాజేంద్రనగర్, జూన్ 1(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ అయ్యప్ప దేవాలయం వార్షికోత్సవం వేడుక సోమవారం నాడు జరుగుతుందని అయ్యప్ప సేవా సమితి ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపింది. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటలకు కలశ స్థాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం 5 గంటలకు గణపతి హెూమం,7 గంటలకు కలశాభిషేకం,9 గంటలకు పడిపూజ కార్యక్రమం జరుగుతుందని శంషాబాద్ అయ్యప్ప సేవాసమితి ప్రకటించింది. ఈ నేపథ్యంలో అయ్యప్ప స్వాముల తో పాటు భక్తులు ఈ వేడుకలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం ద్వారా స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటీ విజ్ఞప్తి చేసింది.

# విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి

- సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి
- డీఎంఆర్ఎల్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.మధుసూధన్ రెడ్డి
- విద్యార్థులు నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించాలి
- సమయాన్ని వృధాగా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి
- సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్
- సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ సాంకేతిక సదస్సు







ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) : విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని డీఎంఆర్ఎల్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.మధుసూధన్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం సమీపంలోని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో అంతర్జాతీయ సాంకేతిక సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎంఆర్ఎల్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... తాజా సాంకేతిక మేధ పరిజ్ఞానాలు, ఇన్నోవేషన్, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి విభాగాల్లోని అభివృద్ధిని విద్యార్థులకు, పరిశోధకులకు పరిచయం చేయడం అనివార్యం అని తెలిపారు. కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్ తో కలిసి అంతర్జాతీయ సదస్సు సావనీర్ ను విడుదల చేశారు. సాంకేతిక పరిజ్ఞానానికి అనుకూలంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వినూత్నంగా ఆలోచిస్తూ నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. అనంతరం కళాశాల సెక్రెటరీ డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు మానవాళికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచించి భవిష్యత్తులో ఉత్తమ విద్యార్థులుగా ఎదగాలని ఆకాంక్షించారు. నూతన ఆలోచనలతో పరిశోధనలు సాగించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శేఖర్ బాబు మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ సదస్సు మా కళాశాల ప్రతిష్ఠను పెంచుతుందని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి నిపుణుల అనుభవాన్ని పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ జి భగత్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇలాంటి సదస్సులలో పాల్గొనటం వల్ల కృత్రిమ మేధజ్ఞానంతో ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సుబ్బరావు మాట్లాడుతూ.. విద్యార్థులు టెక్నికల్ నాలెడ్జ్ పెంపొందించుకోవడం వల్ల కాలేజ్ ప్లేసెమెంట్లలో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. ఈ సదస్సుకు 100 పైగా పరిశోధన పత్రాలు సమర్పించారు. సదస్సు ప్రధానంగా కృత్రిమ మేధస్సు (ఏ1), డేటా సైన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ ఆటోమేషన్, సైబర్ సెక్యూరిటీ, ఇవి అండ్ గ్రీన్ ఎనర్జీ, సెమీకండక్టర్స్ చిప్సెట్ అండ్ కమ్యూనికేషన్స్ మరియు నూతన నిర్మాణ విధానాలు ఆవిష్కరణలపై దృష్టి సారించింది. వారి సాంకేతిక ప్రసంగాలు, పరిశోధనలపై సమర్పణలు వినూత్నంగా ప్రపంచంలో అన్ని ప్రాంతాల నుండి నిపుణులు సదస్సులో పాల్గొనే విధంగా హైబ్రిడ్ (వర్చువల్, ఫిజికల్) విధానంలో నిర్వహించామని సదస్సు కన్వీనర్ డాక్టర్ వెంకటేశం మారగొని తెలిపారు. అనంతరం ప్రతిభావంతులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ డాక్టర్ డి.సైదాన్, విభాగాల హెచ్ఓడిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ' పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం '

- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు
- రాజకీయ పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు
- ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు
- ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్



ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని,ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు మేలు చేకూరుతుందని ఆదిభట్ల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, మరో వెయ్యి ఇళ్లు అదనంగా ఇచ్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు అంధించడం జరుగుతుందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్య వైఖరీ కారణంగా అభివృద్ధి పూర్తిగా వెనకబడిపోయిందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని వివరించారు. గత పదేళ్ళలో ఏ ఒక్కరికీ ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సబ్సిడిపై వంటగ్యాస్ వంటి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకునప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ యొక్క లక్ష్యమని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పేద ప్రజల కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

# రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

- నిజమైన పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు సరైన నిబంధనలు పాటించి నిజంగా ఇల్లు లేని పేదవాళ్ళను గుర్తించాలని కుంట్లూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో నిజమైన నిరుపేదలకు ఇల్లు లేని వారందరికీ సొంత ఇంటి స్థలం ఉండి ఇతరుల ఇండ్లల్లో అద్దెకు ఉంటున్న వారికి మొదటగా ప్రాధాన్యత కల్పించాలన్నారు. నిజమైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించకుండా కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గ్రామాలలో ఇండ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లను మంజూరు చేసి వారికి న్యాయం చేయాలని కోరారు. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూడా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను గులాబీ జెండా కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు.

# 2004-2005 బ్యాచ్ కొత్తూరు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన విద్యార్థులు



షాద్నగర్ ప్రతినిధి జూన్ 1 నగర నిజం కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2004-2005 బ్యాచ్ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ జరిపిన చిలిపి చేష్టలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేసుకున్నారు.ఉపాధ్యాయులకు ఆటపట్టింపులు,విద్యార్థి దశలో ఆట, పాటలు అల్లర్లు మరువలేనివి అన్నారు.20 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై ఆత్మీయంగా కలుసుకోవడం ఆనందకరమైన విషయం ఇరోజును ఎన్నటికీ మర్చిపోలేని రోజులుగా భావిస్తున్నామని పేర్కొన్నారు.ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రేమ పూర్వకంగా ఆనాటి మరువలేని మధురమైన అనుభూతులను గుర్తుచేసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అనందమైములో మునిగిపోయారు.మా గురువలను ఇన్ని రోజులకు కలుసుకోవడం జీవితంలో ఎంతో సంతోషాన్ని కలుగజేస్తుందని వారి ఆనంద భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు.

# వృద్ధురాలి మెడలో మంగళసూత్రం అపహరణ



ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) : ఓ వృద్ధురాలి మెడలో నుండి 3 తులాల మంగళసూత్రాన్ని ఎత్తుకెళ్ళిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని నోముల గ్రామానికి చెందిన మాదరమోని లక్ష్మమ్మ (60) భర్త నర్సింహ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని పోలీస్ క్వార్టర్ సమీపంలోని పాత కూరగాయల మార్కెట్లో ఆకుకూరలు అమ్ముతూ జీవణం కొనసాగిస్తుంది. రోజు మాదిరిగానే ఇబ్రహీంపట్నం కూరగాయల మార్కెట్ కు వచ్చి కూరగాయలు కొనుక్కొని మెన్నెగూడలో అమ్మడానికి వెళుతుంది. అయితే రోజులాగే ఆదివారం ఉదయం సుమారు 4 గంటల ప్రాంతంలో ఊరు నుంచి ఇబ్రహీంపట్నం కూరగాయల మార్కెట్ కు వచ్చి కూరగాయలు కొనుక్కొని ఇబ్రహీంపట్నం బస్టాండ్ వైపు నడుచుకుంటూ వెళ్తుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న మంగళసూత్రాన్ని లాక్కొని పారిపోయాడు. వెంటనే వృద్ధురాలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని గాలింపు చర్యలు చేపట్టారు. ఏసీపీ కేపీవీ రాజు, సీఐ జగదీష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి, సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

# మహిళ అదృశ్యం.. కేసు నమోదు

ఇబ్రహీంపట్నం, జూన్ 1 ( నగరనిజం ) : యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామ పంచాయతీకి చెందిన ఓ మహిళ అదృశ్యమైన ఘటనపై ఆదివారం యాచారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లవెల్లి గ్రామానికి చెందిన దండుగుల శేఖర్ కు 12 సంవత్సరాల క్రితం మమతతో వివాహం జరిగింది. వారికి ఇద్దరు పిల్లలు, కూలీపనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు. కాగా ఈ నెల 30వ తేదీ శనివారం ఉదయం మమత కూలి పనులకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. పొరుగువారితో పాటు బంధువులను వాకబు చేసినా ఆమె సమాచారం తెలవకపోవడంతో పాటు పోన్ కూడా స్విచ్ఛాఫ్ రావడంతో భర్త శేఖర్ ఆదివారం యాచారం పోలీసులను ఆశ్రయించాడు. ఆయన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. తప్పిపోయిన మమత 5 అడుగుల ఎత్తు, గోధుమరంగు వర్ణం, తెలుగు మాత్రమే మాట్లాడగలదని ఇంటి నుండి వెళ్లినప్పుడు లైట్ పింక్ కలర్ చీర ధరించనట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో భర్త శేఖర్ పేర్కొన్నారు.

# ఏనుగు వేణు రెడ్డిని పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి

**అనారోగ్యంతో బాధపడుతున్న జూకల్ మాజీ సర్పంచ్ వేణు రెడ్డి**

**సబితా ఇంద్రారెడ్డి తో ఫోటో దిగి ఎందుకు ముచ్చట పడ్డ చిన్నారులు**



రాజేంద్రనగర్, జూన్ 1(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని జూకల్ మాజీ సర్పంచ్, దివంగత ఇంద్రారెడ్డి అనుయాయుడు ఏనుగు వేణు రెడ్డిని మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఆదివారం రాత్రి జూకల్ గ్రామానికి విచ్చేసిన సబితా ఇంద్రారెడ్డి.... వేణు రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. జూకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏనుగు వేణు రెడ్డి దివంగత మాజీ హోంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డికి ప్రధాన అనుచరుడిగా మెలిగే వారు. అయితే వేణు రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి మాజీ హోమ్ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జూకల్ గ్రామంలోని వేణు రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు.

### సబితా ఇంద్రారెడ్డి తో ఫోటో దిగడానికి ముచ్చట పడ్డ చిన్నారులు

అనారోగ్యంతో బాధపడుతున్న జూకల్ మాజీ సర్పంచ్ ఏనుగు వేణు రెడ్డిని పరామర్శించడానికి వచ్చిన సబితా ఇంద్రారెడ్డితో ఫోటోలు దిగడానికి గ్రామానికి చెందిన చిన్నారులు ముచ్చట పడ్డారు. దీంతో సబితా ఇంద్రారెడ్డి వారి కోరికను మన్నిస్తూ చిన్నారులతో కలిసి సరదాగా ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ లు ఏనుగు మురళీధర్ రెడ్డి, చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు కే శంకర్ రెడ్డి, కే చక్రధర్ రెడ్డి, పెద్ద షాపూర్ మాజీ ఎంపీటీసీ మహమ్మద్ గౌస్ పాషా,యుగంధర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE